విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 07, ఏప్రిల్ 2023

బీజేపీ మతోన్మాద విధానాలపై వామపక్షాలు ధ్వజం

ప్రజా చైతన్యం తీసుకురావాలని నిర్ణయం

ఏప్రిల్ 14 నుంచి 31 వరకు పాదయాత్ర

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, నిరంకుశ పాలనపై సీపీఐ సీపీఎం నాయకులు మండిపడ్డారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ గణే నాయక్ భవన్ లో సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్, సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్, ఆయా పార్టీల నాయకులతో కలసి గురువారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై ఏప్రిల్ 14 నుండి 31 వరకు పాదయాత్ర చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అన్ని వర్గాల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. బిజెపి కార్పొరేట్ మతోన్మాద విధానాలను ఎండగొట్టేందుకు ప్రజలు సంసిద్ధం కావాలన్నారు. ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను చట్టాలుగా తీసుకురావడాన్ని సిపిఐ సిపియం లు పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయన్నారు. బీజేపీ హయంలో అస్తవ్యస్తమైన ఆర్థిక విధానాలు,అధిక ధరలు,నిరుద్యోగం,ప్రైవేటీకరణ,జీఎస్టీతో అన్ని వర్గాల ప్రజలు విసిగి వేసారి పోయారని విమర్శించారు. మరోవైపు మతోన్మాదం,పౌరసత్వం,ఢిల్లీ లో అలజడులు, దళితులు మైనార్టీల పై దాడులు,అవినీతి రఫెల్ ఆదాని కుంభకోణం తదితర అంశాలపై సగటు భారతీయుడు బిజెపి ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి ప్రాజెక్టు నిర్మాణం కోసం గతంలో ప్రకటించిన నిధులు ఇవ్వక పోవడం,పోలవరం నిర్వాసితులకు నిధులు మంజూరు చేయకపోవడం, ఎపి కి ప్రత్యేక హెూదా,వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి,పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు విపరీతంగా పెంచడంతోపాటు పార్లమెంట్లో వ్యవసాయ చట్టాలు,విద్యుత్ సవరణ చట్టం,విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, కడప ఉక్కు ఫ్యాక్టరీ, అమరావతి రాజధాని నిర్మాణం,పరిశ్రమలకు నిధులు ఇవ్వకపోవడం వెనుక బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఎపి ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి వైసీపీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదాని కంపెనీలకు రాష్ట్ర ఆర్థిక వనరులు, పరిశ్రమలన్నింటిని కట్టబెదుతున్నాడని ఇటీవల జిల్లాలో వేలకువేల ఎకరాల భూములు కేటాయించడమే ఇందుకు నిదర్శనమని ఏకరువు పెట్టారు.వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారాలు విపరీతంగా మోపారని ప్రజా సమస్యలు పరిష్కరించడంలో సీఎం జగన్ పూర్తిగా వైఫల్యం చెందాడని ఘాటుగా విమర్శించారు.ప్రజల ఆర్థిక విధానాలను దెబ్బ తీయడమే కాకుండా దోచుకో దాచుకో అన్నచందంగా తయారైన బీజేపీ వైసిపి ప్రభుత్వాలకు చరమగీతం పాడేందుకు ప్రజలందరూ సంసిద్ధం కావాలని పిలపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు నారాయణ స్వామి, మల్లికార్జున, సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లప్ప, రామిరెడ్డి, సీపీఐ రూరల్ మండల కార్యదర్శి రమేష్,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి చిరంజీవి,నాయకులు సుందర్రాజు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

నియోజకవర్గ సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-కూడేరు: ఉరవకొండ నియోజకవర్గం లోని పెండింగ్ పనులు పూర్తి చేయాలని గురువారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన పాదయాత్రలో సిపిఐ తాలూకా కార్యదర్శి జై. మల్లికార్జున తదితరులు వినతి పత్రం అందజేశారు. గతంలో మంజూరైన మైక్రో డ్రిప్ ఇరిగేషన్ పథకాన్ని అమలు చేయాలని, హంద్రీనీవా హెచ్ఎల్సీ పీఏబీఆర్ కాలువల ద్వారా పిల్లకాలవలు ఏర్పాటు చేసి పొలాలకు నీరు అందించాలని, అప్పర్ భద్ర నిర్మాణాన్ని ఆపాలని, ఉపాధి కూలీల వేతనాలు పెంచాలని, సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని తదితరుల డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఏఐటియుసి తాలూకా కార్యదర్శి చిన్న రాయుడు, మండల కార్యదర్శి సుల్తాన్, సహాయ కార్యదర్శి హనుమంతు, సీనియర్ నాయకులు ముట్టాల శ్రీరాములు, రమణప్ప తదితరులు పాల్గొన్నారు.

రాతిదూలం లాగుడు పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-తాడిపత్రి: మండలంలోని ఆలూరుకోన రంగనాథ స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలలో భాగంగా వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్ రెడ్డి రాతిదూలం లాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలూరు కోన రంగనాయకుల స్వామిని రమేష్ రెడ్డి కుటుంబ సమేతంగా దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆల య కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా సంగమేశ్వరుని రథోత్సవం

విశాలాంధ్ర-కూడేరు: మండలం కేంద్రంలోని వెలసిన జోడు లింగాల సంగమేశ్వరుని రథోత్సవం గురువారం అత్యంత వైభవంగా జరిగింది. ఉదయము 9 గంటలకు మడుగుతేరు నిర్వహించి అనంతరం సాయంత్రము రథోత్సవాన్ని ఆలయ చుట్టుపక్కల ఊరేగింపు చేశారు. వేదమంత్రాలతో పూజా కార్యక్రమాలు నిర్వహించి రథోత్సవమును కనుల పండగ నిర్వహించారు. రథోత్సవానికి ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, కేరళ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున భక్తులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఎగ్జిక్యూటివ్ అధికారి బాబు, అలయ అర్చకుల మహేష్, శివ, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష పాత్ర పోషించడంలో టీడీపీ విఫలం

విశాలాంధ్ర-ఉరవకొండ: రాష్ట్రంలో ప్రతిపక్ష పాత్రను పోషించడంలో టిడిపి పార్టీ పూర్తిగా వైఫల్యం చెందిందని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వర రెడ్డి అన్నారు. గురువారం స్థానిక తగుట వీర క్షత్రియ కళ్యాణమండపంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గడచిన నాలుగు సంవత్సరాల కాలంలో కేవలం జగన్మోహన్ రెడ్డిని తిట్టడమే పనిగా టిడిపి పెట్టుకుందన్నారు. నారా లోకేష్ చేపట్టిన యువగలం పాదయాత్ర ప్రజాదరణ లేకుండా సాగుతుందన్నారు. ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండల కేంద్రం లో బుధవారం జరిగిన బహిరంగ సభలో నారా లోకేష్ పిట్టల దొర పయ్యావుల కేశవ్ రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి పోయారని విమర్శించారు. వినీతిలో నిండా మనిగిన చంద్రబాబు, లోకేష్ పయ్యావుల కేశవ్ ఇప్పటికైనా జగన్ ను విమర్శించడం మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం కోసమే విలేజ్ క్లినిక్

విశాలాంధ్ర-రాప్తాడు: సంపూర్ణ ప్రజారోగ్యం కోసం గ్రామస్థాయిలో ప్రభుత్వ ఆసుపత్రులను సీఎం జగన్ మంచి సదుద్దేశంతో ఏర్పాటు చేయడం సంతోషించాల్సిన విషయమని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఫ్యామిలీ డాక్టర్ పథకంలో భాగంగా గురువారం రాప్తాడు మండలం చిన్మయ నగర్‌లో విలేజ్ క్లినిక్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ అనే కొత్త కార్యక్రమానికి సీఎం శ్రీకారం చుట్టారని, దేశంలో ఎక్కడా లేనివిధంగా ఉన్న ఊరిలోనే ఉచిత వైద్యం అందించేలా చర్యలు తీసుకున్నారన్నారు. మహానేత వైయస్ఆర్ తర్వాత పూర్తిస్థాయిలో వైద్యంపై దృష్టి పెట్టిన ప్రభుత్వం ఇదేనన్నారు. నేటి నుండి నుంచి 20వ తేదీ వరకు చేపట్టనున్న జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి సంబంధించిన కిట్లను స్థానిక సచివాలయ కన్వీనర్లు, గృహసారథులకు ఎమ్మెల్యే అందజేశారు. ఎంపీడీఓ సాల్మన్, ఎంపీపీ చిట్రెడ్డి జయలక్ష్మి, జెడ్పీటీసీ పసుపుల హేమావతి, కన్వీనర్, యూత్ కన్వీనర్లు జూటూరు శేఖర్, చిట్రెడ్డి సత్తిరెడ్డి, వైస్ ఎంపీపీలు, డాక్టర్ శ్రావణి, సర్పంచ్ శశికళ, నాయకులు లోకేశ్వర్ రెడ్డి, విజయ్, పాల్గొన్నారు.

హెచ్ఐవి వ్యక్తికి హెపటైటిస్ బి అందించాలి

విలాంధ్ర-అనంతపురం వైద్యం: ప్రతి హెచ్ఐవి కలిగిన వ్యక్తికి హెపటైటిస్ బి వ్యాక్సిన్ అందించాలని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అదనపు సంచాలకులు డాక్టర్ వై.కామేశ్వర ప్రసాద్ తెలియజేశారు. అనంతపురం సర్వజన ఆసుపత్రిలోని సేఫ్ కేర్ సెంటర్, హెచ్ఐవి పరీక్ష కేంద్రం, సుఖ వ్యాధుల పరీక్ష కేంద్రము మరియు ప్రభుత్వ వైద్య కళాశాలలోని స్టేట్ రిఫరల్ సెంటర్, వైరల్ లోడ్ కేంద్రాన్ని గురువారం స్టేట్ షేర్ ఇండియా కోఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ తో కలిసి సందర్శించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ జిల్లా సూపర్వైజర్ జీవీ రమణ,మురళి, నారాయణస్వామి, కేర్ సెంటర్ డాక్టర్ సత్యనారాయణ, షేర్ ఇండియా ప్రతినిధులు నాగార్జున,శశిధర్, అనంత నెట్వర్క్ ప్రెసిడెంట్ వీరాంజనేయులు, ఐసిటిసి కౌన్సిలర్ సుబ్బారెడ్డి, ఎల్ టి చంద్రమోహన్, సుఖ వ్యాధుల కేంద్రం కౌన్సిలర్ చెన్నకేశవులు, వైరల్ లోడ్ కేంద్రం ఇంచార్జ్ డాక్టర్ శైలజ, నాగవేణి,నరేష్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని వాసవి దేవిశెట్టి చిన్నా రామయ్య కల్యాణమండపంలో ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో సన్ షైన్ ఆసుపత్రి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి గురువారం విశేష స్పందన లభించింది .ఈ శిబిరానికి వచ్చిన 200 మందికి కంటి వైద్యులు పరీక్షలు నిర్వహించగా 80 కంటి ఆపరేషన్ కొరకు ఎంపికచేసినట్లు వైద్యులు తెలిపారు. ఆపరేషన్ కొరకు ఎంపికైనా వారికీ ఉచిత బస్సు సౌకర్యం, భోజన వసతి, ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గాధంశెట్టి బాల తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం సభ్యులు చంద్రశేఖర్, రవ్వ నితిన్, రవితేజ, బి. కే. కేదార్, బి. కే రాజు, లక్ష్మీనారాయణ, ధ్రువనారాయణ పాల్గొన్నారు.

తరగతి గదులు ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-బుక్కరాయసముద్రం: జేఎన్టీయూ అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో వివిధ విభాగాల తరగతి గదులను ఉపకులపతి ఆచార్య జి. రంగ జనార్ధన గురువారం ఆకస్మిక తనఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో వీసి ముచ్చటించారు. తరగతి గదులలో విద్యార్థుల యొక్క హాజరు పట్టీలను తనఖీ చేశారు. అనంతరం సివిల్ ఇంజినీరింగ్ విభాగంలోని వివిధ ల్యాబోరేటరీలను పరిశీలించారు. ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విబాగాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న బోధిస్తున్న అధ్యాపకులకు పలు సలహాలు సూచనలను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్. భవాని , ఆచార్య హెచ్. సుదర్శన రావు , ఆచార్య పి.ఆర్. బాను మూర్తి , ఆచార్య అరుణ కాంతి , ఆచార్య విశాలి గోర్పడే , డాక్టర్ దిలీప్ , ఈసీ ఈ డాక్టర్ విష్ణు వర్ధన్ , డాక్టర్ చంద్ర మోహన్ రెడ్డి , భోధన మరియు భోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

విధ్యార్థిని మృతిపై ఎస్టీ కమీషన్ విచారణ

మృతికి కారకులైన వారిపై ఎస్టీ అట్రాసిటి కేసు నమోదుకు సిఫార్సు

న్యాయం జరిగేంత వరకు అండగా ఉంటాం

ఎస్టీ కమీషన్ ఛైర్మేన్ కుంబా రవిబాబు

విశాలాంధ్ర-చిలమత్తూరు: గత నెల 29 వ తేదిన టేకులోడు గురుకులంలో 8 వ తరగతి చదువుతున్న విధ్యార్థిని మహిత మృతిపై గురువారం ఎస్టీ కమిషన్ ఛైర్మేన్ కుంబా రవిబాబు పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్ ఆద్వర్యంలో స్థానిక మహాత్మా జ్యోతి రావ్ పూల్ వెనుకబడిన తరగతుల వసతీ గృహంలో విచారణ చేపట్టారు. అయితే విచారణ సందర్భంగా అనేక విశయాలు బట్టబయలు కావడంతో ఎస్టీ కమీషన్ ఛైర్మెన్ కుంబా రవిబాబు అధికారుల తీరుపై మండి పడ్డాడు.మొదట గురుకుల సిబ్బందితో విధ్యార్థులు తల్లిదండ్రులతో విచారణ చేశారు. కమీషన్ వేసిన ప్రశ్నలకు సిబ్బంది సమాదానం ఇవ్వలేక పోయారు. విచారణ అనంతరం కుంబారవిబాబు మీడియా కు పలు విశయాలను వెల్లడించారు. విధ్యార్థిని అనారోగ్యం పాలైన తర్వత విధ్యార్థిని పట్ల ఎ ఎన్ ఎం, క్లాస్ ఇంచార్జ్ వ్యవహరించిన నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. అలాగే వారీ పీఈటీ అనారోగ్యం తో ఉన్న విధ్యార్థినితో గ్రౌండ్ లో రౌండ్ లు కొట్టించి ఆరోగ్యం మరింత క్షీణించడానికి కారణం అయిందన్నారు. విధ్యార్థిని 19 న అనారోగ్యం పాలైతే ఆ రోజు తల్లిదండ్రులు ఆసుపత్రి లో చూపించి హాస్టల్ లో వదిలితే ఆ రోజు నుండి 28 తర్వాత విధ్యార్థిని అవ్వ వచ్చి ఆసుపత్రి కి తీసుకెల్లెంత వరుకు సిక్ రిజిస్టర్ లో ఎటువంటి ఎంట్రీ లేదన్నారు. విధ్యార్థిని కి ఆరోగ్యం బాగోలేక పోతే సాధ్యమైనంత వరుకు ఆసుపత్రి లో చూపించాలి. కాని ఆసుపత్రి లో చూపించకుండా ఇంటి కి పంపడం ,దీంతో అనారోగ్యం తో ఉన్న విధ్యార్థినిని ఏమాత్రం పట్టించుకోలేదని స్పష్టం అయిందన్నారు. ఆ విధ్యార్థిని తో పాటూ మరో 20 మంది విధ్యార్థిని సిక్ అయ్యారు. మెడికల్ ఆఫిసర్ హాస్టల్ కి వచ్చి పరిశీలన చేసేంత వరుకు బయటపడలేదన్నారు. ఇలా క్లాస్ ఇంచార్జ్ విధ్యార్థిని ల పట్ల నిర్లక్ష్యం స్పష్టం అయిందన్నారు. విధ్యార్థిని అనారోగ్యం పాలైన కనీసం ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకుపోకుండ నిర్లక్ష్యం వహించినట్లు తమ దృష్టికి వచ్చిందని, అలాగే ప్రిన్సిపాల్ బాధ్యత రహితంగా వ్యవహరించడం వల్ల కనీసం ఈ విశయం ప్రిన్సిపాల్ దృష్టికి రాలేక పోయిందని ప్రిన్సిపాల్ వైపల్యం స్పష్టమైందన్నారు. ఇవన్ని ఓ గిరిజన విధ్యార్థిని మృతి కి కారణం అయ్యాయని అన్నారు. ఇది ఇలా ఉండగా మృతి అనంతరం కూడా సిబ్బంది అదికారుల దారుణంగా వ్యవహరించారని అన్నారు. విధ్యార్థిని మృతి అనంతరం చోటు చేసుకున్న పరిణామ పట్ల పలువురు బాధ్యులుగా తేలారని అన్నారు. ఓ గిరిజన విధ్యార్థిని మృతి చెందితే విచారణ చేయకపోవడం,కేసు నమోదు కాకపోవడం దేనికి సంకేతం అన్నారు.గురుకులాల ఏజీవో రాజేంద్ర కుమార్ రెడ్డీ, ప్రిన్సిపాల్ లి విధ్యార్థిని తల్లిదండ్రులును 3.50 లక్షలు ఇచ్చి చేతులు దులుపుకుంటే, సొసైటీ సెక్రేటరీ విధ్యార్థి తండ్రికి కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగం ఆశ చూపి అట్రాసిటి కేసు నమోదు కాకుండా జాగ్రత్త పడ్డారని విచారణలో తేలిందన్నారు. అలాగే ఆసుపత్రి లో ఎమ్ ఎల్ సి చేయకుండా, పోస్ట్ మార్టమ్ చేస్తే విశయాలు బయటకు వస్తాయని పోస్ట్ మార్టం చేయకుండా మ్యానేజ్ చేశారని. పోస్ట్ మార్టం చేయని ఆ ఆసుపత్రి డాక్టర్ కూడా బాధ్యుడిగా చేర్చాలని ఆదేశించాడు. విధ్యార్థిని మృత దేహాన్ని పోస్ట్ మార్టం చేయడానికి సాధ్యాసాధ్యాలపై ఆలోచన చేసి పోస్ట్ మార్టం చేసి మృతికి గల కారణాలపై నిగ్గుతేల్చాలని మృతికి కారకులైన ప్రతి ఒక్కరిపై అట్రాసిటి కేసు నమోదు చేయాలని సిపార్సు చేశారు.అలాగే విధ్యార్థిని కుటుంబానికి 8 లక్షల 50 వేలు రూపాయలు నష్టపరిహారం, 2 ఎకరాల భూమి, తల్లి లేదా తండ్రికి ప్రభుత్వ ఉద్యోగం, ఇంటి నిర్మాణానికి స్థలం కేటాయించాలని అన్నారు. ఇవన్ని అమలు అయ్యేల చూడాలని సబ్ కలెక్టర్ కార్తీక్ కు ఆదేశించారు. అలాగే విధ్యార్థిని మృతికి కారణం అయిన వారిని సస్పెండ్ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కార్తీక్ మాట్లాడుతూ విధ్యార్థిని మృతికి కారకులైన వారిపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేస్తామని అన్నారు. వారి కుటుంబానికి ప్రభుత్వం నిబందనలు మేరకు న్యాయం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ కమీషన్ కమిటీ సభ్యులు వడిత్య శంకర్ నాయక్, సిఐ వేణుగోపాల్,డాక్టర్ రామకృష్ణ, విధ్యార్థి సంఘం నాయకులు బాబావలీ,చంద్రశేకర్ రెడ్డి,నాగబూషణ, గిరిజన సంఘాల నాయకులు శంకరయ్య,ఎన్ రవీనాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-అమడగూరు: అమడగూరు కేంద్రంలో వెలసి ఉన్న చౌడేశ్వరి ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. 8 రోజుల పాటు ఘనంగా జరిగే ఈ ఉత్సవాలకు ఆంధ్ర, కర్ణాటక,తమిళనాడు, కేరళ,నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. అమ్మవారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ ధర్మకర్త పట్టా పురుషోత్తం రెడ్డి, కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు. గురువారం ఘనంగా కుంభగూడు ఉత్సవాన్ని మండల రైతులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో నిర్వహించారు. ఈ నెల 10న నిర్వహించే శ్రీ జ్యోతి ఉత్సవానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. క్రీస్తు పూర్వం 800 సంవత్సరాల క్రితం అమరావతి పట్టణంగా పిలువబడే ఈప్రాంతాన్ని పాలిస్తున్న శ్రీరంగరాజు ఈ ఆలయాన్ని నిర్మించినట్లు గ్రామస్తులు తెలిపారు. అమ్మవారి ఉత్సవాలు గురువారం కుంభకూడు, శుక్రవారం ఉయ్యాలసేవ, శనివారం సూర్యప్రభ, ఆదివారం చంద్రప్రభ, సోమవారం శ్రీజ్యోతి, మంగళవారం అశ్వవాహనము, బుధవారం సింహవాహనము, గురువారం హంసవాహనముతో ప్రజలకు దర్శనం ఇస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.

రాష్ట్ర కార్యదర్శిగా నియామకం

విశాలాంధ్ర-రాప్తాడు: టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా మండలంలోని ఎర్రగుంట గ్రామానికి గజ్జల గజ్జల నారాయణస్వామి నియమి తుల య్యారు. ఈయన టీడీపీలో రెండు దశాబ్దాలకు పైగా సామాన్య కార్యకర్తగా క్రియాశీలకంగా పనిచేశారు. గతేదాది వరకు మూడేళ్లపాటు రాప్తాడు మండల కన్వీనరుగా పనిచేశారు. ఈయన సేవలను గుర్తించి అధిష్టానం టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించింది

ఉద్యమాన్ని తలపించిన గ్రామస్తుల నిరసన

జాతీయ రహదారిపై బైఠాయింపు

కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్

హైవే అధికారుల హామీతో నిరసన విరమణ

విశాలాంధ్ర-లేపాక్షి: సత్యసాయి జిల్లా లేపాక్షి సమీపంలోని గలిబి పల్లి గ్రామ రోడ్డులో ఉన్న బస్ షెల్టర్ ను తొలగించి, ఆ రోడ్డులో గ్రామానికి వెళ్లే మలుపు లేకుండా జాతీయ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారని బుధవారం మధ్యాహ్నం నుండి గ్రామస్తులు తెలుపుతున్న నిరసన గురువారం మధ్యాహ్నం ఉద్యమాన్ని తలపించింది. బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని 24 గంటలుగా నిరసన తెలుపుతున్న అధికారుల స్పందించకపోవడంతో మధ్యాహ్నం సమయంలో సర్పంచ్ ఆదినారాయణ కొండ తో పాటు గ్రామస్తులు కుడికొండ చెక్పోస్ట్ హిందూపురం ప్రధాన రహదారి పై పెద్ద ఎత్తున నిరసన తెలపడంతో సుమారు కిలోమీటర్ మేర ట్రాఫిక్ జామ్ అయింది. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని. గ్రామస్తులతో మాట్లాడిన సంబంధిత పనులు పూర్తి చేసేంతవరకు పక్కకు వెళ్ళమని వారు డిమాండ్ చేయడంతో నిరసన వద్దకు చేరుకున్న తాసిల్దార్ బాబు , హైవే డీఈ, ఎస్సై మునీర్ అహ్మద్ తో గ్రామస్తులు మాట్లాడుతూ రోడ్డు కాంట్రాక్టర్లు ఇప్పటికే ఈ ప్రాంతంలో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని. లేపాక్షి పెద్ద చెరువులో రోడ్డు వేయడమేంటని ప్రశ్నించారు. దేవాలయాలు సమాధులు చెట్లను తొలగించే ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రహదారి అధికారులు గ్రామస్తులతో మాట్లాడుతూ 15 రోజుల్లో మీ గ్రామానికి బస్సు షెల్టర్ ఏర్పాటు చేయడమే కాకుండా రహదారి నుండి మలుపు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో రాతపూర్వకంగా రాసి ఇవ్వాలని వారు కోరగా రాసి ఇవ్వడంతో గ్రామస్తులు నిరసన విరమింప చేశారు. బోర్ల అంజన్ రెడ్డి, మంజు, శ్రీనివాసులు, మోహన్, వెంకటేశులు పాల్గొన్నారు.

నేడు టీడీపీ ఉపాధ్యక్షుడి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - అగళి : సత్యసాయి జిల్లా అగళి మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం ముందు శుక్రవారం ఉదయం11 గంటలకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మడకశిర ప్రజల బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి జన్మదిన వేడుకలు జరుపుకోవడానికి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, కావున తెలుగుదేశం పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జీలు, బూత్ ఇన్చార్జిలు, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమార్ స్వామి ఒక ప్రకటనలో కోరారు.

ఆసుపత్రికి వెళ్లి పింఛను అందజేత

విశాలాంధ్ర-యాడికి: అనారోగ్యంతో అనంతపురం గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న చింత రంగమ్మ అలియాస్ (చౌడమ్మ)కు వాలంటరీ అర్జున్ అనంతపురం వెళ్లి పెన్షన్ నగదు అందజేశారు. వివరాల ప్రకారం.. యాడికి మండల కేంద్రంలోని హాస్పిటల్ కాలనీలో నివాసం ఉంటున్న చింత రంగమ్మ అలియాస్ (చౌడమ్మ) ఈనెల 2 వ తేదిన కిందపడి ఏడ మకాలు ఎముక విరగడంతో ఆపరేషన్ నిమిత్తం మరో వారం రోజులపాటు అక్కడే చికిత్స తీసుకోవలసి ఉంది. ఈనెల ఫ్ధంలో గ్రామ వాలంటీర్ అర్జున్ గురువారం ఉదయం తన సొంత ఖర్చులతో అనంతపురం గవర్నమెంట్ హాస్పిటల్ వెళ్లి పింఛన్ నగదు తంబ్ వేయించి పెన్షన్ నగదు అందజేశారు.

రాప్తాడు: మండల కేంద్రానికి చెందిన మండల రామలక్ష్మి అనారోగ్యంతో బాధపడుతూ అనంతపురంలోని స్నేహలత నర్సింగ్ హెూంలో చికిత్స పొందుతుండగా ఏప్రిల్ నెల వైఎస్సార్ పెన్షన్ కానుక రూ.10వేలు ను గురువారం వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ఆలేఖ్య, గ్రామ వాలంటీర్ బుడగల ఉమాదేవి కలిసి నగరంలోని ఆసుపత్రికి వెళ్లి బాధితురాలకు అందజేశారు.

టీడీపీ బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శిగా ఎం.ఆదినారాయణ

విశాలాంధ్ర-శింగనమల: తెలుగుదేశం పార్టీ అనుబంధ కమిటీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా సింగనమల గ్రామానికి చెందిన ఎం ఆదినారాయణ ను నియమించినట్లు ఆయన తెలిపారు. యం.ఆదినారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని, అనంతపురం జిల్లాలో మొదటిసారిగా రాష్ట్ర బీసీ సెల్ కమిటీ లోకి నాయి బ్రాహ్మణు లకు ప్రాధాన్యత కల్పించి నన్ను నియమించినందుకు పెద్దల మాట నిలబెడతానని, పెద్దల నమ్మకాన్ని వమ్ము చేయనని, నన్ను ఎంపిక చేయడానికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుకి బీసీ సెల్ రాష్ట్ర కన్వీనర్ కొల్లు రవీంద్ర కి, అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాల్వ శ్రీనివాసులుకి ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరికి, శింగనమల నియోజకవర్గ ద్వీసభ్యకమీటి సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి , అలంనరసానాయుడు, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, మాజీ జడ్పిటిసి సభ్యులు రామలింగారెడ్డిలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి తెలుగుదేశం పార్టీ గెలుపు కృషి చేస్తానని తెలియజేశారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 07, ఏప్రిల్ 2023

అండగా మేమున్నామంటూ భరోసా

విశాలాంధ్ర -చెన్నేకొత్తపల్లి: మండలపరిధిలోని ఉప్పర వాండ్ల పల్లి కొట్టాల గ్రామానికి చెందిన మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ తెలుగుదేశం పార్టీ నాయకుడు దొన్నికోట ఈశ్వరయ్య, చిక్కబల్లాపూర్ వద్ద బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలోమృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి పరిటాల సునీత, జిల్లా టిడిపి నాయకుడు ఎల్ నారాయణ చౌదరి గురువారం హుటా హుటిన ఉప్పర వాండ్లపల్లి కొట్టాలు గ్రామానికి చేరుకొని ఈశ్వరయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడు ఈశ్వరయ్య కుటుంబ సభ్యులను వారు పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ పరిటాల కుటుంబం మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అధైర్య పడవద్దని భరోసా ఇచ్చారు. పరిటాల సునీతమ్మ వెంట తెలుగుదేశం మండల నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

పోలీస్ కేసులకు భయపడం...జైలుకు వెళ్లడానికైనా సిద్ధం

విశాలాంధ్ర-పుట్టపర్తి: మొన్న జరిగిన సంఘటనలో నా పైన కార్యకర్తల పైన కేసులు పెట్టారని కేసులకు భయపడమని జైలుకు వెళ్లడానికైనా సిద్ధమని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అభివృద్ధి పైన సవాల్ విసిరాలన్నారు. ఆ సవాలను మేము స్వీకరిస్తూ అభివృద్ధిపై చర్చకు వెళ్లాలని నిర్ణయించుకున్నామన్నారు. దీనిపైన పోలీసులు 30 యాక్ట్ అమలు లోకి తెచ్చారన్నారు. 30 యాక్ట్ ఉండడం వల్ల నన్ను పార్టీ ఆఫీస్ నుంచి బయటకు రానివ్వకుండా బందోబస్తు ఏర్పాటు చేశారన్నారు. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి మా పార్టీ ఆఫీసు ముందుగా వెళ్తూ మా కార్యకర్తలను అవమానించే విధంగా కేకలు వేసుకుంటూ వెళ్లారన్నారు. అందువల్లే సత్యమ్మ గుడి సర్కిల్ కి వెళ్లాల్సి వచ్చింది అన్నారు. అక్కడ కొంతమంది వైసిపి కార్యకర్తలు నాపై చెప్పులు రాళ్ల విసిరారన్నారు. పోలీసుల రంగంలోకి దిగి ఇరువర్గాలను చదరగొట్టడం జరిగిందన్నారు. ఈ సంఘటనకు బాధ్యులుగా ఇరు వర్గాల పైన కేసులు పెట్టాలన్నారు. పోలీసులు అందుకు భిన్నంగా మాజీ మంత్రి నైనా నా ఒక్కని పైనే నాలుగు కేసులు నమోదు చేశారన్నారు. పోలీసులకు ఇది ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ మహిళలపై దుర్భాషలాడానని ప్రజాధనాన్ని

ధ్వంసం చేశానని పోలీసులు కేసు నమోదు చేశారన్నారు. నాకు ఎన్ని కేసులు పెట్టిన నేను ఎదుర్కొంటానన్నారు. నిరాధారమైన కేసులు పెడితే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. మా కార్యకర్తలైన సుధీర్, మనీ, లకు తీవ్రంగా దెబ్బలు తగిలాయని వారు కేసు పెట్టగా ఇంతవరకు పోలీసులు నమోదు చేయలేదన్నారు. ఇదెక్కడి న్యాయమని పోలీసులను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు సామకోటి ఆదినారాయణ పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని కొత్తపేట మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలను ఎన్ ఐ ఎస్ జూడో కోచ్ ఇనాయత్ భాషా నిర్వహించారు. ఈ సందర్భంగా గురువారం ఆర్డిటి జూడో క్లబ్ ఆధ్వర్యంలో ట్రీ ప్లాంటేషన్ ప్రోగ్రాము నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉషోదయ హై స్కూల్ కరెస్పాండెంట్ చాంద్ బాషా విచ్చేసి విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ పై తగు సూచనలను ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ మనకు ప్రాణ శక్తిని అందించేటువంటి చెట్లను కాపాడుకోవడం మనందరి బాధ్యత అని, ప్రతి ఇంటా ఒక చెట్టును నాటగలిగినప్పుడే పర్యావరణాన్ని పరిరక్షించ గలుగుతామని తెలిపారు. మొక్కను నాటడం సులభమని, దానిని పరిరక్షించుటను బాధ్యతగా తీసుకున్నప్పుడే, అనుకున్న ఫలితం లభిస్తుందన్నారు. తదుపరి చాంద్ బాషా చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న జూడో క్లబ్ విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు నందమూరి బాలకృష్ణ పర్యటన

విశాలాంధ్ర- హిందూపురం: శింగనమల నియోజక వర్గంలో జరుగుతున్న నారాలోకేష్ యువగళం పాదయాత్రలో హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సంఘీభావం తెలుపుతారని, సాయంత్రం ఆరు గంటలకు హిందూపురం టౌన్ ఆర్ పి జి టి రోడ్డు అల్ హి లాల్ మైదానంలో, ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొంటారని, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే కార్యాలయం ద్వారా మీడియాకు తెలిపారు.

విద్యార్థులకు సౌకర్యాలు సక్రమంగా ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణములో నీ 15 పరీక్షా కేంద్రాలలో పదవ తరగతి విద్యార్థులందరికీ కూడా మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని, చీఫ్ సూపర్డెంట్లు ప్రత్యేక శ్రద్ధను కనపరచాలని ఆర్డిఓ తిప్పే నాయక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆర్డిఓ జడ్పీ హైస్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జీవనజ్యోతి పరీక్షా కేంద్రాలను వారు ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. తదుపరి పరీక్ష గదులలో విద్యార్థుల యొక్క సదుపాయాలు ఎలా ఉన్నాయి? అన్న వివరాలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఇన్విజిలేటర్ల, విద్యార్థుల వద్ద ఎటువంటి సెల్ఫోన్లు లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలో ఎటువంటి పరిస్థితుల్లోనూ ఇతరులను లోనికి రానీయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పరీక్షా కేంద్రంలోని పోలీసులకు వారు సూచించారు.మొత్తం మీద పరీక్షలు సజావుగా జరిగాయని వారు తెలిపారు.

అంగన్వాడీ ఉద్యోగాల కోసం దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-లేపాక్షి: మండలంలోని చోళసముద్రం, నాయనిపల్లి గ్రామాల్లోని ఖాళీగా వున్న అంగన్వాడి హెల్పర్ ఉద్యోగాల కోసం అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడియస్ సూపర్వైజర్ జయమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చోళసముద్రంలో దృష్టిలోపం వున్న వారికి, నాయనిపల్లిలో ఓసీ జనరల్ మహిళకు రిజర్వు చేయడం జరిగిందన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 12వ తేదిలలోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. మరిన్ని వివరాల కోసం స్థానిక ఐసిడియస్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-అమడగూరు: మండల పరిధిలోని బావాజాన్ కొత్తపల్లి గ్రామానికి చెందిన యు.భాస్కర్ రెడ్డి 46 రోడ్డు ప్రమాదంలో మృతి చెందినట్లు బందువులు పోలీసులు తెలిపారు.యస్ఐ తెలిపిన వివరాలు మేరకు గురువారం ఉదయం 5:30 గంటల సమయంలో వ్యవసాయ పొలంలో పనులు కోసం మారుతీపురంలో కూలీల కోసం వెళ్లి తిరిగి స్వగ్రామానికి వెలుతుండగా మారుతీపురం సమీపంలోని మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి రాతి పై పడ్డారని వెంటనే 108 వాహనం లో కదిరికి తీసుకెళ్లారు. మెరుగైన చికిత్స కోసం తిరుపతి వెలుతుండగా మార్గమధ్యలో మరణించారని మృతుని పోస్టుమార్టం నిమిత్తం కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు వారు తెలిపారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు యస్ఐ తెలిపారు.

దాతల సహకారములతోనే పౌర్ణమి గరుడ సేవ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ప్రతినెల నిర్వహించే పౌర్ణమి గరుడ సేవలో

దాతల సహాయ సహకారంలోనే జరుగుతోందని ఆలయ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రంలో జరిగే విధంగా సాంప్రదాయ పద్ధతిలో ధర్మవరం పట్టణంలో కూడా పౌర్ణమి గరుడ సేవను సాంప్రదాయ పద్ధతిలో, అర్చకులు కోనేరా చార్యులు, చక్రధర్ మకరంద బాబు, భాను ప్రకాష్ తోపాటు భక్తాదుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరన , గోదా రంగనాథ మహిళా మండలి నిర్వహించిన కోలాటం ప్రదర్శన వైనం భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం గరుడసేవ వాహనంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ను గరుడసేవగా ఆసీనులు చేసి, ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం 6 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు స్వామివారిని పట్టణ పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దాతలను చైర్మన్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కుండా చౌడయ్య ,ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ పాలక సభ్యులు, పోరాళ్ల పుల్లయ్య, పోరాళ్ల పద్మావతి వారి శిష్య బృందం, మహిళల కోలాటం, అన్నమాచార్య సంకీర్తనలతో భజనలు అత్యంత వైభవంగా నిర్వహించారు. గరుడ సేవ దాతలుగా నీలూరు రాధమ్మ , నీలూరు శ్రీనివాసులు అండ్ సన్స్- నవీన్ సిల్క్ హౌస్- ధర్మవరం వారు వ్యవహరించడం పట్ల కృతజ్ఞతలు తెలియజేశారు. పట్టణ ప్రజలందరూ కూడా సుఖశాంతులతో ఉండాలని, ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించడం మాకెంతో సంతోషాన్నిస్తోందని తెలిపారు. ఈ గరుడ సేవలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు

విశాలాంధ్ర-బుక్కపట్నం: ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేశామని సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. గురువారం మండల పరిధిలోని బుచ్చయ్య గారి పల్లి గ్రామం నందు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడకుండా నిత్యం రద్దీగా ఉండే ప్రదేశంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. అలాగే ప్రభుత్వ అధికారులు వేసవి దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సురేంద్ర, సామకోటి ఈశ్వరయ్య,మల్లికార్జున,నారాయణస్వామి, విజయ్ పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయండి

సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ పాలనపై "ఏప్రిల్ 14 నుండి 31 వరకు" నిర్వహించబోయే పాదయాత్రను జయప్రదం చేయాలని శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో గురువారం నియోజకవర్గస్థాయి ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వేమయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సమావేశం నియోజకవర్గ కార్యదర్శి ముసుకు మధు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా వెమయ్యా యాదవ్ మాట్లాడుతూ బిజెపి కార్పొరేట్ మతోన్మాద విధానాలను ఎండగొట్టేందుకు ప్రజలు సంసిద్ధం కావాలని, బిజెపి ప్రభుత్వం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలను, చట్టాలు,ఆర్థిక విధానాలు,అధిక ధరలు, నిరుద్యోగం,ప్రైవేటీకరణ,జీఎస్టీతో భారాలు,మతోన్మాదం,పౌరసత్వం, ఢిల్లీలో దాడులు, మత మార్పిడిలు,మైనార్టీ పై దాడులు,దళితులపై దాడులు, అవినీతి రఫెల్ ఆదాని కుంభకోణం,ఇవన్నీటిపైన బిజెపి ప్రభుత్వంను నిలదీయాల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు.జాతీయ ప్రాజెక్టుగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణం,పోలవరం నిర్వాసితులకు నిధులు ఇవ్వకపోవడం,ప్రత్యేక హెూదా,వెనుకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజి,పెట్రోల్,డీజిల్,గ్యాస్ ధరలు, పెంచడంతోపాటు పార్లమెంట్లో వ్యవసాయ చట్టాలు, విద్యుత్ సవరణ చట్టం,విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ, కడప ఉక్కు ఫ్యాక్టరీ,రాజధాని నిర్మాణం,వంటి పరిశ్రమలకు నిధులు ఇవ్వకపోవడం దారుణం కాదా అని వారు ప్రభుత్వాన్ని

ప్రశ్నించారు.రాష్ట్రంలో అధికారంలో ఉన్నటువంటి వైసీపీ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదాని కంపెనీలకు రాష్ట్ర వనరులు, సంపద,పరిశ్రమలన్నీ కూడా కట్టబెట్టడం జరుగుతుందిఅని, వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు నుండి పూర్తిగా రాష్ట్ర ప్రజలపై ఆర్థిక భారాలు మోపుతూ, ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా వైఫల్యం చెందింది అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి జే వి రమణ, ముద్దిగుబ్బ వెంకటేష్,సిపిఐ పట్టణ కార్యదర్శి రవి, సహాయ కార్యదర్శి రమణ, చేనేత కార్మిక సంఘం నియోజక వర్గ కార్యదర్శి వెంకట నారాయణ, వెంకట స్వామి, సిపిఐ నాయకులు శ్రీధర్, సురేష్ ,రంగయ్య , సీనా, ఆది, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రాజా,కుల్లాయప్ప మహిళా సమైక్య పద్మ,ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి పోతులయ్య పాల్గొన్నారు.

రైతులందరికీ తప్పనిసరిగా నష్టపరిహారం అందిస్తాం

విశాలాంధ్ర-గోరంట్ల: గోరంట్ల మండలంలో త్వరలో 716 జి కదిరి - హిందూపురం వరకు నాలుగు లైన్ల రహదారి నిర్మాణానికి సర్వే పనులు ప్రారంభించడం జరుగుతుందనీ, ఆయా గ్రామాల లోని రైతులు సర్వే పనులకు సహకరించాలని తహసిల్దార్ రంగనాయకులు కోరారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని సిరికల్చర్ కార్యాలయం నందు రైతులతో గ్రామ సభ నిర్వహించారు. గ్రామసభలో గోరంట్ల, మల్లాపల్లి, తిప్పరాజు పల్లి, కసిరెడ్డిపల్లి, జినం వాండ్లపల్లి తదితర గ్రామాల రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులందరికీ రెవెన్యూ జాబితా మేరకు నష్టపరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. ఎవరు ఎలాంటి అపోహలకు గురి కాకుండా సర్వే పనులు వేగవంతంగా జరిగేందుకు సహకరించాలన్నారు. అలాగే జిల్లా అధికారులతో సమీక్షించి రైతులందరికీ న్యాయం జరిగేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. అలాగే గోరంట్ల మండలంలో పాటు విజయవాడ నుండి వచ్చే ప్రధాన రహదారి, తదితర రహదారుల నిర్మాణాలతో రూపురేఖలు మారిపోతాయని ప్రతి ఒక్కరు సహకరిస్తే గోరంట్ల మండల అభివృద్ధి మరింత జరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. గ్రామ సభలో వీఆర్వోలు అనిల్, సల్మాన్ ఖాన్, మన్సూర్, చంద్రకళ తో పాటు రైతులు పాల్గొన్నారు. గు లైన్ల రహదారి నిర్మాణానికి సర్వే పనులు ప్రారంభించడం జరుగుతుందనీ, ఆయా గ్రామాల లోని రైతులు సర్వే పనులకు సహకరించాలని తహసిల్దార్ రంగనాయకులు కోరారు. ఈ సందర్భంగా గోరంట్ల పట్టణంలోని సిరికల్చర్

కార్యాలయంలో రైతులతో గ్రామ సభ నిర్వహించారు. గ్రామసభలో గోరంట్ల, మల్లాపల్లి, తిప్పరాజు పల్లి, కసిరెడ్డిపల్లి, జినం వాండ్లపల్లి తదితర గ్రామాల రైతులు హాజరయ్యారు. ఈ సందర్భంగా భూములు కోల్పోతున్న రైతులందరికీ రెవెన్యూ జాబితా మేరకు నష్టపరిహారం అందజేయడం జరుగుతుందన్నారు. ఎవరు ఎలాంటి అపోహలకు గురి కాకుండా సర్వే పనులు వేగవంతంగా జరిగేందుకు సహకరించాలన్నారు. అలాగే జిల్లా అధికారులతో సమీక్షించి రైతులందరికీ న్యాయం జరిగేలా కృషి చేయడం జరుగుతుందన్నారు. అలాగే గోరంట్ల మండలంలో పాటు విజయవాడ నుండి వచ్చే ప్రధాన రహదారి, తదితర రహదారుల నిర్మాణాలతో రూపురేఖలు మారిపోతాయని ప్రతి ఒక్కరు సహకరిస్తే గోరంట్ల మండల అభివృద్ధి మరింత జరిగే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపారు. గ్రామ సభలో వీఆర్వోలు అనిల్, సల్మాన్ ఖాన్, మన్సూర్, చంద్రకళ తో పాటు రైతులు పాల్గొన్నారు.

సజావుగా 'పది' పరీక్షలు నిర్వహించండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: కొత్తచెరువు మండల కేంద్రంలోని బాలురు, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, శ్రీవిద్య పాఠశాలలో10వ తరగతి పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.బసంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కొత్తచెరువు మండల కేంద్రంలోని బాలురు, బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, శ్రీవిద్య పాఠశాలలో జరుగుతున్న 10వ తరగతి పరీక్షలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయన్నారు. 10వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 3వ తేదీ నుంచి 18వ తేదీ వరకు నిర్వహిస్తుండగా,జిల్లాలో 125 పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు జరుగుతున్నాయని, ఎలాంటి ఇబ్బంది లేకుండా పరీక్షలు నిర్వహించడం జరుగుతోందన్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు అవసరమైన తాగునీరు, విద్యుత్ సరఫరా, తదితర మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు.సిట్టింగ్ స్క్వాడ్ గోపాల్ నాయక్, డిపార్ట్మెంట్ చీఫ్ కు సుమన, చెన్నకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ పట్టణంలో పదవ తరగతి పరీక్షా కేంద్రాలకు తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ కె.కార్తీక్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జరుగుతున్న పరీక్షలను, కనీస వసతులు గురించి ఆరా తీశారు. అలాగే పట్టణంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల

నందు మరియు శాంతినికేతన్ పాఠశాల సెంట్రల్ స్కూల్ నందు జరుగుతున్న కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు.ఆయనతోపాటుగా తాహసిల్దార్ స్వర్ణలత ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

విశాలాంధ్ర-గోరంట్ల: టెన్త్ పబ్లిక్ పరీక్షలలో భాగంగా గురువారం మండలంలో 1250 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా, 1233 మంది విద్యార్థులు హాజరయ్యారు. 17 మంది విద్యార్థులు గైర్హాజరు అయినట్లు మండల విద్యాధికారి గోపాల్ నాయక్ తెలిపారు. రెండవ రోజు తెలుగు పేపర్ పరీక్షలు నిర్వహించగా సజావుగా జరిగాయి. పరీక్ష కేంద్రాలను తహసిల్దార్ రంగనాయకులు, ఎంపీడీవో రఘునాథ్ గుప్తా తదితరులు తనిఖీలు నిర్వహించారు. ఏ సెంటర్లో అయినా కాపీయింగ్ కు పాల్పడితే ఇన్విజిలేటర్ల పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సీఐ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది పరీక్ష కేంద్రాల వద్ద బందోబస్తు నిర్వహించారు.

ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: గ్రామీణ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం ఇవ్వడమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిధిలోని పోతుకుంట గ్రామంలో గల విలేజ్ హెల్త్ క్లినిక్ ను వారు ప్రారంభించారు. అనంతరం క్లినిక్ లో గల వైద్య పరికరాలను, మందులను తదితర వాటిని వారు పరిశీలించారు.అనంతరం కేతిరెడ్డి వెంకట్రామి రెడ్డి మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ విధానము తో(కుటుంబ డాక్టర్ విధానం) ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు వారు తెలిపారు పోతుకుం ట గ్రామంలో 24 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ఈ క్లినిక్ ను ప్రారంభించడం, ప్రజలకు చేరుబాటులో వైద్య సేవలు అందించ డం నాకెంతో సంతోషంగా ఉందన్నారు.14 రకాల వైద్య పరీక్షలను నిర్వహించడం జరుగు తుందన్నారు. డిప్యూటీ డిఎంహెచ్వో సెల్వియా సల్మాన్,నోడల్ ఆఫీసర్ డాక్టర్ పుష్పలత, ఎంపీహెచ్వో శివయ్య,పోతుకుంట సర్పంచ్ నాగవేణి,ఎం.ఎల్ హెచ్పి,సచివాలయ సిబ్బంది,ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎం శ్యామల,హెల్త్ అసిస్టెంట్ ఆంజనేయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల పరిధిలోని దేమకేతేపల్లి పంచాయితీలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలందరికీ ఉచితంగా ఆధునిక వైద్య సేవలు తాము ఉంటున్న ఊర్లోనే అందించాలన్న లక్ష్యంతో ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని దేమకేతేపల్లి ఆరోగ్య ఉప కేంద్రంలో సర్పంచ్ ఈడిగ తిరుమలేశ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పాల్గొన్న మండల వైద్యాధికారి రామకృష్ణ మాట్లాడుతూ పి.హెచ్.సి డాక్టర్ లలో ఒకరు కనీసం నెలలో రెండు సార్లు తమకు కేటాయించిన గ్రామంలోని ఆరోగ్య కేంద్రం, పాఠశాలలు,అంగన్వాడీలు సందర్శించి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ గంగాధర్, పి.హెచ్.ఎన్ లీలావతి, మాజీ ఎంపీటీసీ లక్ష్మి రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, ఎం.ఎల్.హెచ్.పి లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, ఇతర వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని వెంకటగిరి పాలెం నందు గురువారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన కుటుంబ వైద్యుడు ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమమును జిల్లా లో స్థానిక ఎమ్మెల్యే మాల గుండ్ల శంకరనారాయణ, జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ లాంచనంగా ప్రారంభించారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ నందు ప్రజలకు అందు సేవల గురించి ప్రజలకు తెలియజేశారు. ఉదయం 9:30 గంటల నుండి 12:30 గంటల వరకు క్లినిక్ నిర్వహిస్తారని, గర్భిణులు బాలింతలు బిపి మరియు షుగర్ పరీక్షలు మొత్తం 14 రకాల పరీక్షలు చేస్తారన్నారు. ఇంటి వద్దకే వైద్య బృందం ప్రతి ఇంటిని సందర్శించి వైద్య సేవలు అందిస్తారు. జిల్లా వైద్యాధికారిఎస్ వి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు గీత రామ్మోహన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ఆదినారాయణ, ఎంపీటీసీ నారాయణస్వామి మరియు ఆరోగ్య శాఖ అధికారి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పన్నులు సకాలంలో చెల్లించండి

విశాలాంధ్ర-కదిరి: పురపాలక సంఘమునకు చెల్లించాల్సిన అన్ని రకాల పన్నులను సకాలంలో చెల్లించిపట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శ్రీ హరి బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం కమీషనర్ మాట్లాడుతూ 2023-24 ఆర్థిక సంవత్సరంనకు అడ్వాన్స్ గా చెల్లించి 5శాతం రాయితీ పొందవచ్చునని తెలిపారు. ఇంటి పన్నులు, నీటి పన్నులు, ఖాళీ స్థలం పన్నులు ట్రేడ్ లైసెన్సులు, తాము కేటాయించిన కేంద్రాలలో డబ్బులు చెల్లించి, రసీదును పొందాలని వారు తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించాలని అయన సూచించారు.

'స్పందించు సాయమందించు'కు విరాళం

విశాలాంధ్ర - అగళి : ఆర్డిటీ స్వచ్ఛంద సంస్థ సేకరిస్తున్న స్పందించు సహాయం అందించు కు స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థులు రూ.4 వేలు విరాళం అందించినట్లు ప్రిన్సిపాల్ చక్రదారి తెలిపారు.గురువారం పాఠశాల లో ఆర్డిటీ ఆధ్వర్యంలో స్పందించు సాయమందించు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల నుంచి కొన్ని రోజులుగా సేకరించిన 4వేల రూపాయలను ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్, అగళి లో ఆర్డిటీ సంస్థ పేరు మీద డి.డి తీసి మడకశిర రీజియన్ ఆర్డిటీ ఎస్టిఎల్ వెంకటేష్కు అందించారు.

డిగ్రీ కళాశాల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-పెనుకొండ: రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ ఆర్జేడీ రీజినల్ జాయింట్ డైరెక్టర్ డా. డి.నాగలింగారెడ్డి స్థానిక పి.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు పట్టీ, కార్యాలయ రికార్డులు, బోధన, బోధన సిబ్బంది నిర్వహించు పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై, విద్యార్థులకు అందుతున్న మౌలిక సౌకర్యాలు, వసతులు, బోధనా ప్రక్రియ తదితర విషయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆర్జెడి వెంట, కళాశాల ప్రిన్సిపల్ డా. నీలం రమేష్ రెడ్డి, ఐక్యుఎసి కోఆర్డినేటర్ డా. కె. హరీష్ బాబు ఉన్నారు.

గర్భిణులకు ఆరోగ్య పరీక్షలు

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు

గురువారం ఉదయం మండలంలోని కల్లూరు, నాయనిపల్లి, కొండూరు, లేపాక్షి గ్రామాలకు చెందిన 45 మంది గర్భవతులకు ఇన్చార్జి వైద్యాధికారిణి డాక్టర్ రెహనా ఆరోగ్య పరిక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి వ్యక్తిగత పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం తీసుకోవాల్సిన అవశ్యకత గురించి తెలిపారు. అనంతరం ఆసుపత్రికి విచ్చేసిన గర్భవతులకు మధ్యాహ్నం భోజనం పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ ఓ హుస్సేన్బీ, పిహెచ్ఎస్ భాగ్యలక్ష్మి, సూపర్ వైజర్లు గంగులమ్మ, గోవిందప్ప, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు. కోడిపల్లిలో కుటుంబ డాక్టర్ మండలంలోని కోడిపల్లె ఆరోగ్య కేంద్రం లో గురువారం ఉదయం ఫ్యామిలీ ఫిజీషియన్ కుటుంబ డాక్టర్ విధానం కార్యక్రమాన్ని మండల వైద్యాధికారి డాక్టర్ రాజకుమార్ ప్రారంభించారు. వైద్య అధికారులు సుదర్శన్ బాబు సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మహిళా సాధికారతే సీఎం ధ్యేయం

విశాలాంధ్ర-నల్లచెరువు రూరల్: మహిళల ఆర్థిక సాదికారతకు కృషి చేస్తున్నారని కదిరి శాసనసభ్యులు డాక్టర్ పీవీ సిద్దారెడ్డి అన్నారు. మండల కేంద్రములోని గీతామందిరంలో గురువారం నిర్వహించిన వైఎస్సార్ ఆసరా 3డవ విడతచెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో గల 575 స్వయం సహాయక సంఘాలలోగల అక్కచెల్లెమ్మలకు రూ 4.18కోట్ల రూపాయలను వారి ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ జోనల్ ఇంఛార్జి రమణా రెడ్డి, ఎంపిడివో శకుంతల, ఏపియం రమణమ్మ, వైస్ ఎంపీపీలు నారాయణ స్వామి, రామలక్ష్మమ్మ, కోఆప్షన్ సభ్యులుబట్టి హైదర్వలి, సింగల్ విండో అధ్యక్షులు జయచంద్రారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ రాజప్ప, టెంపుల్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, సర్పంచులు సంఘంమండలఅధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి, యువనాయకులు సానే హరినాథ్ రెడ్డి, తనకల్లు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగభుషణ, సర్పంచులు, వివిధ శాఖల చైర్మన్లు, డైరెక్టర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు,వాలంటీర్లు,సోషల్ మీడియాసోదరులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్వయం సహాయక సంఘాల పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పుట్టపర్తి: రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయి ఆరామంలో కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి అర్బన్, రూరల్ మండలాలలో వైయస్సార్ ఆసరా మూడో విడత వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, కన్వీనర్లు రంగారెడ్డి, నరసారెడ్డి, పుడా చైర్ పర్సన్ లక్ష్మీ నరసమ్మ, ఎంపీపీ రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ తిప్పన్న, సెట్ క్యాప్ డైరెక్టర్ మాధవరెడ్డి, కౌన్సిలర్లు సాయి గీత, నాయకులు నారాయణరెడ్డి, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ మండల కేంద్రం నందు గురువారం మార్కెట్ యార్డు నందు మహిళలకు వైయస్సార్ ఆసరా మూడో విడత చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు మాలగుండ్ల శంకర్ నారాయణ, ఎమ్మెల్సీ మంగమ్మ పాల్గొని మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. మండల వ్యాప్తంగా 1265 మహిళా సంఘాలకు కాను 6.28 కోట్లు మంజూరైనట్లు ఇప్పటివరకు మూడో విడతలలో 18.85 కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు జమయాయని వారు తెలిపారు.మండల అధ్యక్షులు గీత రామ్మోహన్ రెడ్డి, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, కన్వీనర్ బాబు, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, సర్పంచులు శ్రీకాంత్ రెడ్డి, ఆదినారాయణ, సాయి రామ్ నాయక్, ఎంపీటీసీ నిర్మల నారాయణస్వామి, ఎంపీడీవో శివ శంకరప్ప, ఏపిఎం రవీంద్రారెడ్డి, రాజగోపాల్ రెడ్డి, సమైక్ లీడర్లు, మహిళా సంఘాల నాయకురాలు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.